జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 7-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 267 పేజీలు: 4 వెల : రూ.7

# హిందువులంటే.. అంత చులకనా?

* ఆదిత్యుని ఆలయంలో బాత్రూమ్ వద్ద ప్రసాదం తయారీ, విక్రయం
* భక్తుల మనోభావాలు పట్టించుకోని ఆలయాధికారులు
* మండిపడుతున్న భక్తులు
* సామాజిక మాధ్యమాల్లో ఇటీవల వీడియో వైరల్
* అయినా మారని ఆలయాధికారుల తీరు








**శ్రీకాకుళం క్రైం, మార్చి 6 (వార్త):** ప్రముఖ పుణ్యక్షేత్రం అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో కొందరు అధికారులు, సిబ్బంది, అర్చకుల తీరు వివాదాస్పదంగా మారుతోంది. హిందువుల మనోభావాలను కించపరుస్తుండడంతో భక్తులు ఆవేదనకు గురవుతున్నారు. నిత్యం భక్తులతో కిటకిటలాడుతున్న అరసవల్లి దేవస్థానం ప్రతిష్టను మంటగలుపుతున్నారని కొందరు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఆలయంలో ప్రసాదాలు, నిత్యాన్నదానం కోసం తయారు చేసే వంటకాలను మరుగుదొడ్ల పక్కన నిర్వహిస్తుండడం, పంపిణీ చేస్తుండడంతో భక్తులు మండిపడుతున్నారు. ఇటీవల కొందరు దీన్ని వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఈ వీడియో వైరల్ అయింది. అయినప్పటికీ అధికారుల తీరులో మార్పు రాలేదు. ఇంత పెద్ద ఆలయంలో ప్రసాదం వండించేందుకు, పంపిణీ చేసేందుకు సరైన వసతి లేదా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. శాశ్వత అన్నదానం కోసం, ఆలయాభివృద్ధి కోసం పెద్ద ఎత్తున దాతలు నిధులు అందిస్తున్నారు. ఆ నిధులు ఏం అవుతున్నాయని భక్తులు నిలదీస్తున్నారు. దేవస్థానం సిబ్బంది, అధికారులు, అర్చకుల మధ్య సమన్వయం లేకపోవడంతో ఇటువంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ఎవరివారు యమునాతీరు అన్న చందంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇకనైనా జిల్లా కలెక్టర్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ స్పందించి ప్రసాదాల తయారీ, పంపిణీపై దృష్టి సారించాలని, హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.

## గురువుల.. వివాదం

* రచ్చకెక్కుతున్న కొత్త శాసనం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల మధ్య రగడ
* సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసిన ఓ ఉపాధ్యాయుడు
* వైరల్ అవుతున్న ఫిర్యాదు కాపి

**శ్రీకాకుళం క్రైం, మార్చి 6 (వార్త):** ఇచ్ఛాపురం మండలంలోని కొత్తశాసనం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల మధ్య వివాదం రచ్చకెక్కింది. ఓ ఉపాధ్యాయుడు ఏకంగా అక్కడ పనిచేస్తున్న వారిపై అభియోగాలు చేస్తూ ఓ ఫిర్యాదును తయారు చేసి ఏకంగా ఉపాధ్యాయ సంఘాల వాట్సాప్ గ్రూపులో పెట్టాడు. ఈ ఫిర్యాదు కాపీ సామాజిక మాధ్యమాల్లో రెండు మూడు రోజులుగా హల్‌చల్ చేస్తోంది. హైస్కూల్‌లో ఏం జరుగుతుందన్న దానిపై, జరుగుతున్న తప్పిదాలపై ఏకంగా ఓ లెటర్ రాసి పడేశాడు. ప్రస్తుతం దీనిపై ఉపాధ్యాయ సంఘాల్లో కూడా చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రితో పాటు డిప్యూటీ సీఎంకు, సీఎం పేషీకి, విద్యాశాఖ మంత్రికి, జిల్లా విద్యాశాఖాధికారికి ఈ లెటర్‌ను పంపిస్తున్నట్టు పేర్కొన్నాడు.

(అసలు కొత్త శాసనం ఉన్నత పాఠశాలలో ఏం జరుగుతోంది.. వివాదానికి ఆద్యులు ఎవరు..అక్కడ ఎటువంటి అక్రమాలు జరిగాయి.. ఉన్నతాధికారులు ఎందుకు స్పందించడం లేదు.. తదితర అంశాలపై త్వరలో జాతీయ వార్తలో కథనాలు)



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## బాలల సంరక్షణ కేంద్రాలకు రిజిస్ట్రేషన్ గడువు 10 వరకు పొడిగింపు

**శ్రీకాకుళం, మార్చి 6(వార్త):** జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వేతర బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు బాలల న్యాయ (జువెనైల్ జస్టిస్) చట్టం 2015లోని సెక్షన్ 41 ప్రకారం రిజిస్ట్రేషన్‌ను ఈ నెల 10లోగా చేసుకోవాలని జిల్లా పర్యవేక్షణాధికారి బీవీ రవికుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. గతసారి ఇచ్చిన రిజిస్ట్రేషన్ ప్రకటనను గమనించని కొన్ని స్వచ్ఛంద సంస్థలు గడువు పొడిగించాలని కోరాయని, వారి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని రవి కుమార్ పేర్కొన్నారు. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకోని సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మార్చి 10, 2025లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు ఫారమ్ మరియు ఇతర వివరాలు http://wdcw.ap.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్ లేకుండా బాలల సంరక్షణ కేంద్రాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# లైంగిక వేధింపులపై పిల్లలకు అవగాహన పరచాలి

**-డీఎంహెచ్‌వో డాక్టర్ బాలమురళీకృష్ణ**



**శ్రీకాకుళం, మార్చి 6(వార్త):** పిల్లలపై లైంగిక వేధింపులు జరుగకుండా వారిని జాగ్రత్తగా చూసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. టి.వి. బాలమురళి కృష్ణ తెలిపారు. గురువారం వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పిల్లలపై లైంగిక వేదింపులు ఏ విధంగా నివారించాలి అనే అంశంపై ఒక్క రోజు అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలపై లైంగిక దాడులు జరగకుండా చూసుకోవడం మనందరి భాద్యతన్నారు. లైంగిక దాడులకు పాల్పడిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించడం జరుగుతుందని తెలిపారు. లైంగిక వేదింపులపై పిల్లలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని, అపరిచితులతో జాగ్రత్తగా ఉండేటట్లు జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. ఎన్.సి.డి. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.వెంకటరావు మాట్లాడుతూ పిల్లలపై లైంగిక దాడులు జరగకుండా చూసుకోవడం తల్లితండ్రుల బాధ్యతే కాకుండా మన అందరి బాధ్యత అని, దీనిపై సమాజం అవగాహణతో వుండాలని తెలియజేశారు. పిల్లలకు గుడ్ టచ్-బేడ్ టచ్ లపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి ట్రైనర్ ఎస్. ఉదయ్ కుమార్, సైకాలజిస్ట్ రాజకుమార్ మాట్లాడుతూ ఈ రోజుల్లో పిల్లలు పలు లైంగిక వేదింపులకు గురి అవుతున్నారని, వీటి నుండి పిల్లలు ఏవిధంగా అప్రమత్తంగా వుండాలనే అంశాలపై వివరించారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు వుండేవని, నేడు స్వతంత్ర కుటుంబాలుగా జీవించుట వలన పిల్లల మానసిక ఎదుగుదలకు సరైన విషయాలు భోదించేవారు లేరన్నారు. పిల్లలకు ఏది మంచో ఏది చెడో ఉపాద్యాయులు కూడా తెలియజేయాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డియంహెచ్‌ఓ డాక్టర్ మేరీ కాథరరీన్, డి.పి.యం.ఓ. వాన సురేష్ కుమార్, వైద్యాధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సి.డి.పి.ఓ. లు, ప్రభుత్వ మానసిక ఆసుపత్రి సిబ్బంది, సైకియాట్రిస్ట్ డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్ వెన్షన్ పిడియాషెయన్, మెడికల్ ఆఫీసర్, డిఈఐసి మేనేజర్ మరియు వైద్య ఆరోగ్య శాఖా సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థినులకు పోలీసు ఆయుధాలు, పరికరాలపై అవగాహన

**శ్రీకాకుళం, మార్చి 6(వార్త):** జిల్లా పోలీసులు దైనందిన కార్యక్రమాల్లో భాగంగా నిర్వర్తించే విధి నిర్వహణలు, వినియోగించే అయధాలు, సాంకేతిక పరికరాలను ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో జరుగుతున్న మహిళా సాధికారత వారోత్సవాలు భాగంగా జిల్లాలో విరివిగా గురువారం శ్రీకాకుళం పట్టణ కేంద్రంగా రెండువ పట్టణ స్టేషన్,ఎచ్చెర్ల పోలీస్ కమ్యూనిటీ హాల్, జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ పరిధిలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఇందులో భాగంగా టౌన్ డిఎస్పీ సీ.హెచ్ వివేకా ఆనంద్ ఎచ్చెర్ల పోలీసు కమ్యూనిటీ హల్ లో, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పోలీసులు వారి వారి పోలీసు స్టేషన్ లో విధి నిర్వహణలో భాగంగా ప్రతి దినం ఉపయోగించే వి హెచ్ ఎఫ్ సెట్,సాంకేతికత పరికరాలు,కమ్యూనికేషన్, బాంబ్ టెక్షన్,డిస్పోజల్ సామాగ్రి,వివిధ రకాల ఆయుధాలు, పోలీసు జాగిలాలు పని తీరు,డ్రోన్స్ వినియోగం,వేలి ముద్రల సేకరణ,బాడీవార్న్‌కెమెరాలు,లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్,ట్రాఫిక్ పోలీసులు వినియోగించేబ్రీత్ ఎనలైజర్స్, సిగ్నల్స్, స్పీడ్ గన్,మరియు ఇతర పరికాలు,నేర పరిశోధనలోను, బాంబ్లను గుర్తించడంలో పోలీసు డాగ్స్ పని తీరు, బాంబ్ డిస్పోజల్ పరికరాలు గురించి , ప్రభుత్వా పాఠశాల విద్యార్ధులకు అవగాహన కల్పించారు తెలిపారు. తక్షణమే అందుబాటులో ఉన్న విహెచ్‌ఎఫ్ సెట్ ద్వారా జిల్లా కేంద్రంలో ఉన్న పోలీస్ కంట్రోల్ రూమ్ కు మాట్లాడి పోలీసు విధి నిర్వాహణలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. అదేవిధంగా పోలీసు స్టేషన్ భౌగోళిక స్వరూపం, మ్యాప్ ద్వారా సరిహద్దులు రహదారి మార్గాలు సరిహద్దు పోలీస్ స్టేషన్లో గ్రామాలు తదితరాంశాలు పూర్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువుకునే వయసులో మహిళా చట్టాలు, హక్కులు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని మహిళలు బాలికలు ఆపద సమస్యలు జిల్లా పోలీస్ శాఖ వారి డయల్ 100,112 నంబర్లు ప్రతి ఒక్కరు గుర్తించుకొని పోలీసు వారిని సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని తిలకించారు. ఎచ్చెర్ల పోలీస్ కమ్యూనిటీ హాల్లో నందు జరిగిన ఓపినస్



కార్యక్రమానికి ఏ ఆర్ డీఎస్పీ ఎల్ శేషాద్రి ,మహిళా పోలీస్ స్టేషన్ సిఐ త్రినేత్రి, ఎస్సై లక్ష్మి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**శ్రీకాకుళం, మార్చి 6(వార్త):**శ్రీకాకుళంలో నాబార్డు సారథ్యంలో సంయుక్తంగా జిల్లా స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అభివృద్ధి ప్రబంధకులు (డిడిఎం) కె. రమేష్ కృష్ణ అధ్యక్షత వహించారు. రమేష్ కృష్ణ తన ప్రసంగంలో మహిళా ఆరోగ్యం, పోషకాహారం, స్వయం ఉపాధి అభివృద్ధి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. నాబార్డు మహిళల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను మహిళలు అందిపుచ్చుకుని ఆర్ధిక శక్తిగా ఎదగాలని అన్నారు. మహిళా సంఘాల ప్రాముఖ్యత, జాతీయ ఆర్థికాభివృద్ధి మరియు కుటుంబ ఆదాయంపై వారి పాత్రను వివరించారు. మహిళలు స్వయం సహాయ సంఘాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని బ్యాంక్ రుణాల ద్వారా యూనిట్లు నెలకొల్పడానికి నాబార్డ్ ప్రోత్సహిస్తుంది అని అన్నారు. ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ - మాట్లాడుతూ మహిళా నాయకత్వం, ఆర్థిక సామాజిక సుస్థిరత్వంతో మహిళాలు ప్రపంచస్థాయిలో ఎదగాలని, సమాజంలో సాంత్వనను సమతుల్యం చేసే విధంగా వ్యవహరించాలని అన్నారు. మహిళలను విద్య, ఆర్ధిక స్వాతంత్ర్యం, నాయకత్వ అవకాశాల ద్వారా సాధికారత చేయడం ఎంతో ముఖ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా నుండి వివిధ విభాగాల మహిళా ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థల మహిళా కార్యకర్తలకు సన్మానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్‌డిఏ శ్రీగౌరి , టి త్రినేత్రి, మహిళా పోలీసు విభాగం ఇన్స్పెక్టర్, డాక్టర్ అనూష, డాక్టర్ వి. సునిత - శాస్త్రవేత్తలు, శోభారాణి, సంధ్య రాణి - బ్యాంక్ మేనేజర్ , లలిత - యూనియన్ బ్యాంక్ బ్యాంక్ మేనేజర్ , ఝాన్సీ బ్యాంక్ మేనేజర్, లలిత - కె.జి.బి.వి ప్రిన్సిపల్, వివిధ ఎన్ జి ఓ, ఎఫ్.పి.ఓ ల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు మద్యం షాపుల కేటాయింపు



**శ్రీకాకుళం, మార్చి 6(వార్త):** జిల్లాలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కల్లు గీత కార్మికుల్లోని ఉప కులాలకు కేటాయించిన 18 షాపులకు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ గురువారం లాటరీ తీశారు. గీత కార్మికులకు (శ్రీశయన, సెగిడి, గౌడ, యాత, సొండి) షాపుల కేటాయింపు ప్రక్రియను నగరంలోని బి.ఆర్. అంబేద్కర్ కళావేదికలో పారదర్శకంగా పూర్తి చేశారు. జిల్లాలోని 18 షాపులకు మొత్తం 204 దరఖాస్తులు రాగా, లాటరీ ద్వారా శ్రీశయన కులానికి చెందిన 10 మందికి, సెగిడి కులానికి చెందిన 4 గురికి, గౌడ, యాత కులానికి ఒక్కొక్కటి చొప్పున, సొండి కులానికి చెందిన ఇద్దరికీ లాటరీ ద్వారా షాపులు కేటాయింపు ప్రక్రియను జాయింట్ కలెక్టర్ స్వయంగా లాటరీ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ, కులం, స్థానికత, ఉప కులాన్ని నిర్ధారించే ధృవీకరణ పత్రాలు సమర్పించడంతో పాటు, నిర్దేశించిన మొత్తాన్ని రేపటి లోగా చెల్లించిన వారికే షాపులు కేటాయిస్తామని తెలిపారు. ఒకవేళ ఎవరైనా అనర్హతకు గురైతే మొదటి ప్రాధాన్యతలో వచ్చిన తర్వాతి వ్యక్తికి షాపులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి నాయుడు, ఇతర ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ లాటరీ ప్రక్రియను పూర్తిగా వీడియోగ్రఫీ ద్వారా చిత్రీకరించారు.

## గిరిజనులకూ మద్యం దుకాణాలు కేటాయించాలి



**సారవకోట, మార్చి 6(వార్త):** రాష్ట్రంలో గీత కార్మికులకు, సొండి కులస్తులకు మద్యం షాపులు కేటాయించిన మాదిరిగానే గిరిజనులకు కూడా మద్యం షాపులో కేటాయించాలని ప్రభుత్వాన్ని గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి డిమాండ్ చేశారు డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నేటి కూడా ఎక్స్ చేంజ్ అధికారులు గిరిజన గ్రామాల్లో గిరిజనులు నాటుసారా అమ్ముతున్నారనే నెపంతో గిరిజనులపై తప్పుడు కేసులు బనాయించి గిరిజనులకు భయభ్రాంతులకు గురిచేస్తున్న ఎక్స్ చేంజ్ పోలీసులు, ఈ తప్పుడు కేసులు వల్ల గిరిజనుడు సమాజంలో తిరగలేక అవమానంతో చాలామంది గిరిజనులు పొట్ట చేత పట్టుకొని వలసలు వెళుతున్నారు. ఏదైతే ఈ ప్రభుత్వం గీత కార్మికులకు, సొండి కులస్తులకు ఏ విధముగా మద్యం షాపులు మంజూరు చేసిందో అదే విధముగా గిరిజనులకు కూడా మద్యం షాపులు కేటాయించే వాళ్ళకు జీవన ఉపాధి కల్పించాలని ప్రభుత్వానికి కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్తు సభ్యులు, జన్ని.దాలయ్య, బాలకృష్ణ, కృష్ణారావు,నాగేశ్వరరావు పాల్గొన్నరు.

## పోలియో బాధిత బాలుడికి చక్రాల కుర్చీ

**శ్రీకాకుళం, మార్చి 6(వార్త):** స్థానిక కలెక్టర్ బంగ్లా ఎస్సై కాలనీలో నివాసముంటున్న లోపింటి అప్పలరాజు, లావణ్యల కుమారుడు రితీష కు, అదే వీధికి చెందిన ధవళ జనార్ధన్, బొడ్డేపల్లి చాణిక్య అందించిన సహకారంతో శ్రీకాకుళం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు చేతులమీదుగా చక్రాల కుర్చీ అందించి మాట్లాడుతూ రెడ్ క్రాస్ ప్రతినిధి నంది. ఉమా శంకర్ వాట్సప్ స్టేటస్ ద్వారా సమాచారం అందుకుని ఈ రోజు చక్రాల కుర్చీ వితరణ చేపట్టిన ధవళ జనార్ధన్, బొడ్డేపల్లి చాణిక్య ల సహకారం గొప్పదని, ప్రతీ ఒక్కరూ ఒక సామాజిక ఆలోచనతో ముందుకువచ్చి నిరుపేదలకు అండగా నిలవాలన్నారు. చిన్నారుడు పుట్టుకతో పోలియోతో బాధపడుతూ మంచానికే పరిమితమని, తండ్రి దినసరి కూలీకాగా, తల్లి చుట్టుపక్కల ఇళ్లల్లో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని దాతలు ఏదో ఒక రకంగా ఈ కుటుంబానికి సహాయం చెయ్యగలరన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు, బాధిత కుటుంబసభ్యులతో పాటు, రెడ్ క్రాస్ ప్రతినిధులు చిన్మయ రావు, మేనేజర్ జి. రమణ, నంది. ఉమా శంకర్, బి.జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## తోపుడు బండ్ల వ్యాపారులు చట్ట పరిధిలో వ్యాపారాలు నిర్వహించాలి

**శ్రీకాకుళం, మార్చి 6(వార్త):** తోపుడు బండ్ల వ్యాపారులు చట్ట పరిధిలో వ్యాపారాలు నిర్వహించుకోవాలని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ అధికారి కె. వెంకటరత్నం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ప్రయాణిస్తూ కాలినడకన తోపుడు బండ్ల పై ప్యాక్ చేసిన లేదా తాజాగా తయారు చేసిన ఆహారాన్ని విక్రయించే వ్యాపారస్తులు ఎటువంటి రుసుములు చెల్లించకుండా ఎఫ్ఎస్ఎస్ఎఐ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ను ఎఫ్ఎస్సిఎఓఎస్ పోర్టల్, యూజర్ మాన్యువల్ ద్వారా ఉచితంగా పొందవచ్చుని తెలిపారు. %https://fscos.fssai.gov.in/user-manual% ఉత్తర్వులు 28 సెప్టెంబర్, 2024 వర్తింపులోనికి వచ్చినట్లు ఆయన వివరించారు. వివరములకు 1800112100 లేదా helpdesk - foscos.gov.inను సంప్రదించాలన్నారు. కావున హాకర్స్ అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చట్ట పరిధిలో వ్యాపారాలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు.




## కిడ్నీ వ్యాధిపై అవగాహన

**మందస, మార్చి 6(వార్త):** మందస మండలం లోని ఉద్దాన ప్రాంతమైన సువర్ణపురంలో సిక్కోలు ఉద్దానం సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం జరిగింది. గ్రామంలోని పాఠశాలలోని విద్యార్థులకు కిడ్నీ వ్యాధిపై అవగాహన కల్పించారు. పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న 62 మంది విద్యార్థులకు శ్రీకాకుళం జిల్లాను పట్టిపీడిస్తున్న కిడ్నీ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ రోజుకు కనీసం రెండు లేదా మూడు లీటర్లు నీరు తాగాలని ఎస్ యూఎస్ఎస్ ట్రస్ట్ ప్రతినిధులు చెప్పారు. ముఖ్యంగా ఉద్దానాన్ని కిడ్నీ భూతం పగపట్టినట్టు ప్రజలను కబలిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సేవాసమితి సభ్యులు తారక్, పవన్, స్కూల్ హెడ్మాస్టర్ జి.శంకరరావు, ఉపాధ్యాయులు ఉమ, రాజేశ్వరి, దాలయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా సభ్యులు ప్రత్యేకంగా మాట్లాడుతూ మీలో ఎవరైనా ఆకలితో ఉన్నవారికి, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలనే ఆలోచన ఉంటే మాతో చేతులు కలపాలని, 7207119285 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

## నదుల అనుసంధానానికి బడ్జెట్‌లో నిధులేవీ?

**ఇచ్ఛాపురం, మార్చి 6(వార్త):** తాము అధికారంలోకి వస్తే, నదులను అనుసంధానం చేసే కార్యక్రమాలు చేపడతామని ఎన్నికల ముందు అట్టహాసంగా ప్రకటనలు చేసిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నదులు అనుసంధానానికి సంబంధించి సరైన కేటాయింపులు చేయలేదని కౌన్సిల్లో శాసనమండలి సభ్యులు నర్తు రామారావు గురువారం ఆరోపించారు. ముఖ్యంగా, ఇచ్ఛాపురం నియోజకవర్గం ప్రజలకు, రైతాంగానికి ఎంతో అవసరమైనటువంటి వంశధార నది జలాలు బహుదాకు అనుసంధానం చేసేదానికి ఈ వార్షిక బడ్జెట్లో ఒక రూపాయి కూడా కేటాయింపులు చేపట్టలేదని ఈ సందర్భంగా రామారావు మండలిలో ప్రస్తావించారు. పలాస వరకు వంశధార నది జలాలు వస్తున్నాయని, శివారు నియోజకవర్గమైన తమకు మాత్రం ఆ జలాలు అందడం లేదని, కేవలం వర్షాధారం మీదే వ్యవసాయ రంగం కొనసాగుతోందని.. వ్యవసాయంపై ఆధారపడి ఈ నియోజకవర్గ ప్రజలు, రైతాంగం, వ్యవసాయ కూలీలు ఈ నదులు అనుసంధానానికి సంబంధించి బడ్జెట్లో నిధులు కేటాయిస్తారని ఎదురు చూశారని తెలిపారు. 2025 - 26 వార్షిక బడ్జెట్లో ఈ నదులు అనుసంధానానికి సంబంధించి నిధులు లేకపోవడంతో తనతో పాటు వారంతా కూడా కూటమి ప్రభుత్వం మోసం చేసిందని గ్రహిస్తున్నట్టు చెప్పారు. శాసన మండలి చైర్మన్ ద్వారా ఈ రెండు నదుల అనుసంధానం ఆవశ్యకత, అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు.





## వేంకటేశ్వర స్వామిని తాకిన సూర్య కిరణాలు

**ఇచ్ఛాపురం, మార్చి 6(వార్త):** బొడ్డకాలి గ్రామంలో కొలువైన కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో గురువారం స్వామి యొక్క పాదాలకు సూర్య కిరణాలు తాకాయి. ఈ ఘటనను గమనించిన భక్తులు తన్మయత్వం చెందారు.

## మెగా వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు

**సంతబొమ్మాళి, మార్చి 6(వార్త):** నౌపడ స్టేట్ బ్యాంకు ప్రాంగణంలో జెమ్స్ ఆసుపత్రి వైద్య బృందం ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది . ఈ శిబిరాన్ని స్టేట్ బ్యాంక్ అకౌంటెంట్ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. వైద్యులు డాక్టర్ ప్రసన్న సమక్షంలో పలువురికి ఉచితంగా బీపీ, షుగర్ గుండె, కిడ్నీ, కీళ్లు, క్యాన్సర్, ఈ సి జీ , కంటి పరీక్షలు నిర్వహించారు .ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలకు జేమ్స్ హాస్పిటల్ రాగోలు కు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో జేమ్స్ వైద్య బృందం, సిబ్బంది శివప్రసాద్, లక్ష్మణరావు, విజయలక్ష్మి, పి.అను తో పాటు స్టేట్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.




# తన భూమి వేరే వారికి బదలాయింపా?

**-పలాస రెవెన్యూ అధికారులపై మండిపడ్డ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు**

**పలాస, మార్చి 6(వార్త):** ఎంతో పేరున్న పలాస తహసీల్దార్ కార్యాలయం ప్రస్తుతం అవినీతి ఆరోపణలు మధ్య కొట్టుమిట్టాడుతుందని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ఆరోపించారు. కార్యాలయంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన గురువారం మాట్లాడారు. తరాల నుండి తమ హక్కు లో ఉన్న 25/3 లో 65 సెంట్లు, 42 లో 292 సెంట్లు లో 96 సెంట్లు తన తండ్రి బల్ల నర్సింహమూర్తి పేరుతో ఉందని వివరించారు. అన్ని హక్కులున్న భూముని ప్రస్తుత తహసీల్దార్ కార్యాలయ రెవిన్యూ అధికారులు వేరే వారికి ఎలా బదిలీ చేసారని ఆయన తప్పు పట్టారు. మున్సిపాలిటి ప్రదమ పౌరుని భూమికే ఇలా అయితే సమాన్య, మధ్య తరగతి వర్గాలు భూములు విషయములో ఇంక ఎంత ఇబ్బందులు పెడుతున్నారో అని ఈ సందర్భంగా గుర్తు చేసారు. గతంలో సూది కొండ ప్రాంతములో అప్పుడు పేదలకు పట్టాలిచ్చిన అప్పటి అధికారే ఇప్పుడు అదే భూములను అక్రమంగా అక్రమించుకున్నారని చెబుతూ తొలగించడం ఈ రెవెన్యూ అధికారికే చెల్లిందని ఆరోపించారు. మామ్ముళ్లు ఇస్తే ఒకరి భూమి వేరే వారికి ఇచ్చేస్తారా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ప్రయివేట్ వ్యక్తులకు ఎలా ముట్ట చెపుతారని ప్రశ్నించారు. తరాల నుండి రైతుల ఆధీనంలో ఉన్న భూములు వేరే వారికి దఖలు పరిచే అధికారము వీరికి ఎవరిచ్చా రని ప్రశ్నించారు. ఇక్కడ జరుగుతున్న భూబాగోతము నడుపుతున్న వారిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోరా అనిని సూటిగా ప్రశ్నించారు. ఈ సమస్యపై ఆర్డీఓకు జిల్లా కలెక్టర్



కు, ముఖ్యమంత్రి కార్యాలయానికిలో పిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. ఈ సమావేశములో కౌన్సిలర్ దుర్గా శంకర్ పండా పాల్గొన్నారు.

# పతి పూజలతో పైసా వసూల్

**- శృతి మించి పోతున్న దాసుడు ఆగడాలు**

**- భక్తుడు మొబైల్ తీసుకుని దాసుడు దౌర్జన్యం**

**- పట్టించుకోని పోలీసులు అధికారులు**

**సంతబొమ్మాళి, మార్చి 6(వార్త):**సంతబొమ్మాళి మండలం పోతునాయుడుపేటలో పరపటి రాము అలియాస్ రెయ్యమ్మ తల్లి దాసుడు వికృత చేష్టలు రోజురోజుకు పరాకాష్టకు చేరుకుంటున్నాయి. మూఢనమ్మకాల ముసుగులో వచ్చిన భక్తుడుపై గురువారం దాసుడు దాడికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే హనుమంతు నాయుడుపేటలో రెయ్యమ్మదాసుడు దగ్గరకు కుటుంబ సమస్యలపై పతివేసేందుకు టెక్కలికి చెందిన ఓ వ్యక్తి బంధువులతో వచ్చాడు. అతను దోసుడుకు ఇచ్చే పల్లెములో రూ. 50 దక్షిణ పెట్టడంతో దాసుడుకు కోపం వచ్చి ముందుగా అక్కడి నుండి 50 రూపాయలు పళ్లెం తీయమని ఆవేశంతో భక్తుడుకు చెప్పాడు. భక్తుడు ఏమైంది స్వామి అని అడిగే లోపల ఆ పళ్లెంలో భక్తుడు మొహంపై కొట్టి ఎంతో మంది జనం ఉన్న వారి ఎదురుగా అవమానపరిచాడు. దీంతో భక్తుడు బయటకు వచ్చి మళ్లీ ఎందుకు స్వామి నేను చేసిన తప్పేంటి అని ప్రశ్నించే ప్రయత్నం చేయగా అతని వద్ద ఉన్న మొబైల్ దౌర్జన్యంగా తీసుకొని దాడి చేశాడు. అయితే ఆ భక్తుడు నౌపడ పోలీసులను ఆశ్రయించే సమయంలో దాసుడు గల వ్యక్తులు మొబైల్ తెచ్చి భక్తులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అయితే భక్తుడు అక్కడి నుండి టెక్కలి వచ్చి మీడియా బృందానికి తమకు జరిగిన విషయాన్ని



విన్నవించాడు. అయితే మూఢనమ్మకాల ముసుగులో నిలువు దోపిడీ క్షుద్ర పూజలతో పైసలు కాల్ చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదంటూ భక్తుడు ఆవేదన వ్యక్తం చేశాడు. చేస్తున్నప్పుడు ఎంతోమంది తోటి భక్తులు ఉన్న కనీసం స్పందించలేదని వాపోయాడు. తుల బలహీనతే ఆసరాగా చేసుకుని కోట్లాది రూపాయలు దోచుకుంటున్నాడని, అమాయకులే టార్గెట్ గా ఈ దోపిడీ దోసెడు కొనసాగిస్తున్నారని భక్తుడు తమ ఆవేదన వ్యక్తం చేశాడు. నౌపడ పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలో హనుమంతు నాయుడుపేటలో రోడ్డుకు పక్కనే మూఢనమ్మకాల పూజలు బహిరంగంగానే కొనసాగుతున్న పోలీసులు పట్టించుకోకపోవడం గమనార్హం. గతంలో ఇదే దాసుడుపై ఎన్నో ఆరోపణలు వచ్చినప్పటికీ పోలీసులు అధికారులు మౌనంగా ఉండడం పై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. భూత వైద్యం మూఢనమ్మకాల పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేసిన వారిపై పోలీసులకు చర్యలు తీసుకొని మూఢనమ్మకాలలో మునిగి ఉన్న వారిని చైతన్య పాఠశాల అవసరం ఎంతైనా ఉంది.

## నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్‌కు దరఖాస్తు చేసుకోండి

**శ్రీకాకుళం, మార్చి 6(వార్త):**విక్షిత్ భారత్ యూత్ పార్లమెంట్ భారతదేశ పురోగతి కోసం లక్ష మంది యువ నాయకులను పోషించాలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2017 దార్శనికతకు అనుగుణంగా ఉంది. వికసిత భారత్ 2047 కింద పునఃరూపకల్పన చేయబడింది, ఇది జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో బహుళ-స్థాయి ఆఫ్‌లైన్ ఆకృతిని అనుసరిస్తుంది, యువత జాతీయ సమస్యలపై చర్చించడానికి మరియు విధాన రూపకర్తలతో నిమగ్నమవ్వడానికి అధికారిక వేదికను అందిస్తుంది. నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ 2025, విక్షిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కింద, చేరికను మెరుగుపరుస్తుంది, అన్ని రాష్ట్రాల అర్హతలు దోహదపడేలా చూస్తాయి. ఈ ఈవెంట్ మీడియా హౌస్‌లకు సమర్పించబడిన తుది తీర్మానంతో ముగుస్తుంది, యువత-ఆధారిత విధాన సిఫార్సులను విస్తరించడం, నాయకత్వం, ప్రజాస్వామ్యం మరియు పౌర నిశ్చితార్థాన్ని పెంపొందించడం. నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ 2025 జాతీయ సమస్యలపై క్రమశిక్షణతో కూడిన చర్చలను ప్రోత్సహించడం మరియు విభిన్న దృక్కోణాల పట్ల సహనాన్ని ప్రోత్సహించడం ద్వారా యువతలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పార్లమెంటరీ విధానాలపై పాల్గొనేవారికి అవగాహన కల్పిస్తుంది, క్రియాశీల పౌరసత్వాన్ని ప్రోత్సహిస్తుంది మరియు దేశ నిర్మాణంలో యువత ప్రమేయాన్ని పెంచుతుంది. అదనంగా, ఇది నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి సారిస్తుంది, యువకులకు వారి సామర్థ్యాన్ని గ్రహించడానికి మరియు పరిపాలన మరియు విధాన రూపకల్పనకు అర్థవంతంగా దోహదపడేలా చేస్తుంది. ఈ పండుగ ద్వారా, యువకులు విధాన రూపకల్పన మరియు ప్రజాస్వామ్య నిశ్చితార్థంలో ప్రత్యక్ష అనుభవాన్ని పొందుతారు, సమాజానికి సమర్థవంతంగా సహకరించేలా వారిని సన్నద్ధం చేస్తారు. నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ (%చ్రీఖీ%) 2025 జాతీయ సమస్యలపై క్రమశిక్షణతో కూడిన చర్చలను ప్రోత్సహించడం మరియు విభిన్న దృక్కోణాల పట్ల సహనాన్ని ప్రోత్సహించడం ద్వారా యువతలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పార్లమెంటరీ విధానాలపై పాల్గొనేవారికి అవగాహన కల్పిస్తుంది, క్రియాశీల పౌరసత్వాన్ని ప్రోత్సహిస్తుంది మరియు దేశ నిర్మాణంలో యువత ప్రమేయాన్ని పెంచుతుంది. అదనంగా, ఇది నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి సారిస్తుంది, యువకులకు వారి సామర్థ్యాన్ని గ్రహించడానికి మరియు పరిపాలన మరియు విధాన రూపకల్పనకు అర్థవంతంగా

నమోదు చేయడానికి, విద్యార్థులు తప్పక:

1. mybharat.gov.in ని సందర్శించండి.
2. “మీకు విక్షిత్ భారత్ అంటే ఏమిటి?” అని సంబోధించే ఒక నిమిషం వీడియోను అప్‌లోడ్ చేయండి.
3. అదే పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయండి.

రిజిస్ట్రేషన్ పోర్టల్ ఫిబ్రవరి 25, 2025 నుండి మార్చి 9, 2025 వరకు తెరిచి ఉంటుంది. ఈ ఫెస్టివల్‌లో 5,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులు నమోదు చేసుకుని పాల్గొనే అవకాశం ఉంది.

ముఖ్య అధికారులు ఈవెంట్‌ను పర్యవేక్షిస్తారు, సజావుగా అమలు మరియు సమర్థవంతమైన యువత నిశ్చితార్థానికి భరోసా ఇస్తారు. ప్రాథమిక సమన్వయకర్తలు: మహేశ్వరరావు (సభ్య కార్యదర్శి,డిప్యూటీ డైరెక్టర్,) డా. ఎస్‌వీజీ రెడ్డి (ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, )డా. షేక్ షంషుద్దీన్ (ప్రోగ్రామ్ ఆఫీసర్)ఈ అనుభవజ్ఞులైన నిపుణులు ఈవెంట్ ద్వారా పాల్గొనేవారికి మార్గనిర్దేశం చేస్తారు, అభ్యాసం మరియు నాయకత్వ అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని ప్రోత్సహిస్తారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## మందసలోనే ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

**మందస, మార్చి 6(వార్త):** గిరిజనులు అధికంగా జీవస్తున్న మందస మండలంలోనే ఐటీడీఏ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని గిరిజన పరిరక్షణ సంఘము అధ్యక్షుడు సవర నర్సింహులు, ఉపాధ్యక్షుడు సవర హరికృష్ణ, సవర సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాకు ఐటీడీఏ ప్రాజెక్టు కావాలని అభిప్రాయం సరైనదే కానీ, మినీ ఐటిడిఏ ప్రాజెక్టు కావాలని కోరడంపై వారు అభ్యంతరం తెలిపారు.

మందస మండలంలో అత్యధికంగా జీవిస్తున్న గిరిజనుల అభివృద్ధి కోసం ఇక్కడే ఐటీడీఏ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని కోరారు. మెలియాపుట్టి మండలంలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తే ఇచ్ఛాపురం, మందస మండలాలకు చెందిన గిరిజనుల పరిస్థితి ఇబ్బందికరంగా మారుతుందని వారు గుర్తు చేశారు. మందస మండలంలో నోడల్ ఐటీడీఏ నిర్మించాలని వారు కోరారు.



## కన్నుల పండువగా వేంకటేశ్వర కళ్యాణం

**పలాస, మార్చి 6(వార్త) :** వజ్రపుకొత్తూరు మండలం బెండిలో వేంకటేశ్వరుని కళ్యాణాన్ని కన్నుల పండువగా ఆలయ అర్చకులు, గ్రామస్తులు నిర్వహించారు. నందికేశ్వర ఆలయ ప్రాంగణంలో శ్రీ భూ సమేత వాసుదేవుని కళ్యాణ మహోత్సవం నేత్ర పర్వతంగా నిర్వహించారు. తొలుత ఉత్సవ మూర్తులకు ఆలయం చుట్టూ తిరువీధి నిర్వహించి కళ్యాణ మండపం పై కొలువు తీర్చారు. వేంకటేశ్వరునితో పాటు శ్రీదేవి, భూదేవిలను సుందరంగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా వేంకటేశ్వరునికి పూజాదికాలు నిర్వహించారు. వేంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. గోవిందనామ స్మరణలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ మంగళ వాయిద్యాలు, సన్నాయి మేళాలు బాజా బజంత్రీలతో వేంకటేశ్వరుని పెళ్ళికొడుకును, శ్రీదేవి , భూదేవి లను పెళ్లి కుమార్తె లను చేశారు. పెళ్లి ఘట్టాన్ని శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా రోహిణి నక్షత్ర శుభ ముహూర్తాన కల్యాణ క్రతువును భక్త జనుల మధ్య జరిపించారు. వేంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవానికి వందలాది మంది తరలి వచ్చి తిలకించి పులకించారు.అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శర్వాన గీతా రవి, కూర్మారావు దేవి, దాసరి గోపాల్, మహాలక్ష్మి దంపతులు , శివ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## అసంపూర్తి ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి

**-కమిషనర్ నడిపేన రామారావు**




**పలాస, మార్చి 6(వార్త):** "మన ఇల్లు మన గౌరవం" పథకం కింద పలాస పురపాలక సంఘమునకు సంబంధించి రామకృష్ణాపురం లేఔట్ లో అసంపూర్తిగా ఉన్న ఇండ్లను త్వరగా పూర్తి చేయించవలసిన బాధ్యత అందరూ ఏమినిటీ కార్యదర్శుల పైన ఉన్నదని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. గురువారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో రామకృష్ణాపురం లేఅవుట్ ప్రత్యేక అధికారి బి. రమణమూర్తి హాజరైన ఈ సమావేశంలో, ప్రభుత్వం వారు చేపడుతున్న హౌసింగ్ పథకంలో భాగంగా రామకృష్ణ పురం లేఔట్ లో ఇంకను అసంపూర్తిగా మిగిలియున్న ఇండ్లను లబ్ధిదారులతో మాట్లాడి తొందరగా వారిని మోటివేట్ చేసి మార్చి 31వ తేదీలోగా పూర్తి చేసే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ వారు, అన్ని సచివాలయంలో ఏమినిటీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

**వంగర, మార్చి 6(వార్త):** సంగాం, ఓనె అగ్రహారం, మెట్టమగ్గూరు, ఓనె మగ్గూరు గ్రామాల్లో నేడు ఉదయం 8:30 నుండి 2 గంటల వరకు విద్యుత్తు నిలుపుదల చేయడం జరుగుతుందని ఎలక్ట్రికల్ ఏఈ సాంబశివ రావు గురువారం తెలిపారు. ఈ గ్రామాలకు వెళ్లి విద్యుత్తు లైన్లో చెట్ల కొమ్మలు తొలగించడం కొరకు విద్యుత్తును నిలుపుదల చేయడం జరుగుతుందని చెప్పారు. ఆయా గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు గమనించాలని కోరారు.



# వల్లభ నారాయణుడు..
# ఉద్దానం ఆరాధ్యుడు

**-మత్స్యవతారంగా భక్తుల నమ్మకం**

**-18వ శతాబ్దంలో వెలసిన నారాయణస్వామి**

**-9 నుంచి 14వరకు స్వామి డోలోత్సవాలు**


**-మందస సంస్థానాధీశులతో ఆలయ నిర్మాణం**

**మందస, మార్చి 6(వార్త):** పచ్చని తోటల మధ్య వెలసిన ఉద్దాన సుందర ఆరాధ్య దేవుడే వల్లభ నారాయణస్వామి. 18వ శతాబ్దంలో వెలసినట్టు చరిత్ర చెబుతుండగా, స్వామివారి డోలోత్సవాలు శోభాయమానంగా జరుగుతాయి. మందస మండలంలోని ఉద్దాన గ్రామమైన రట్టిలో శ్రీవల్లభనారాయణుని డోలోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. 5 రోజుల పాటు యాత్ర జరుగుతున్నప్పటికీ, మూడు రోజుల పాటు భక్తులు భారీ ఎత్తున తరలివస్తారు. ప్రతీ ఏటా పలాస ఏపీఎస్ ఆర్టీసీ రట్టి జాతర పేరిట ప్రత్యేక బస్సులు నడుపుతుంది. సముద్ర తీర ప్రాంతాన అందమైన కొబ్బరి తోటల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణంలో 18వ శతాబ్ద కాలంలో మందస మండలం రట్టి గ్రామంలో శ్రీవల్లభనారాయణస్వామి ఆలయం వెలసింది. రాచరిక పాలన నుంచి ప్రతీ ఏటా శివరాత్రి 12 రోజుల తరువాత స్వామి వారి డోలోత్సవాలను నిర్వహించడం పరిపాటి. అందులో భాగంగానే ఈ నెల 9వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఐదు రోజుల పాటు రట్టి శ్రీవల్లభనారాయణ స్వామి డోలోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. సింహాచలం పుణ్యక్షేత్రంలో వెలసిన సింహాద్రి అప్పన్న, రట్టిలో వెలసిన శ్రీవల్లభ నారాయణస్వామిని ఒక్కటిగా చెప్పుకునే భక్తులు ఉత్సవాల సందర్భంగా జిల్లాలోని మారుమూల ప్రాంతాల నుంచే కాక ఒరిస్సా రాష్ట్రం నుంచి కూడా అసంఖ్యాక భక్త జనులు స్వామి వారిని దర్శించుకోవడం విశేషం.


**పురాణ కథనం...**

18వ శతాబ్ది ప్రారంభంలో నెల్లూరు జిల్లా బుద్ధగిరి గ్రామ నివాసులు వారి సమీప అడవిలో నిత్యము కట్టెలు కొట్టుకుంటూ జీవనోపాధి సాగిస్తూ ఉండే వారు. ఒకనాడు యధావిధిగా కట్టెలు కొడుతుండగా ఒక పాల చెట్టు నుంచి రక్తము స్రవించింది. అది చూసిన వారంతా భయాందోళనకు గురై మూర్ఛపోయారు. అదే సమయమున వారి ఇంటిలో నిద్రిస్తున్న ఆడ పడుచులకు స్వామి వారు దర్శనమిచ్చి జరిగిన విషయం చెప్పగా గ్రామ ప్రజలంతా కలసి అడవికి వచ్చి మూర్ఛపోయిన వారిని లేపి రక్తము కారిన పాలచెట్టు కాండమును భక్తి శ్రద్ధలతో పూజించారు. స్వామి వారి ఆజ్ఞ మేరకు ఆ ప్రజలు తమ భుజాన కాండమును వేసుకుని ఆ గ్రామ దేవాలయం వైపున ఉన్న సముద్ర తీరం గుండా ప్రయాణించారు. ఆకలి, అలసట లేకుండా ప్రయాణిస్తున్న వారికి నదులు, వాగులు, ఏరులు, సెలయేరులు, త్రోవనివ్వగా ప్రయాణించి రట్టి గ్రామసమీపంలో గల సముద్ర తీరం వద్దకు చేరుకున్నట్లు కథనం ప్రచారంలో ఉంది. ప్రతీ ఏటా వివేకానంద యువజన సేవాసంఘం, గ్రామ అభివృద్ధి, గ్రామ పెద్దలు, యువత ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతాయి.

రట్టి సముద్ర తీర ప్రాంతానికి చేరుకున్న సమయంలో సింహాద్రి అప్పన్న భక్తుడు అయిన మందస సంస్థానాదీశులు రాజాజగన్నాథ రాజమణి దేవ్కు శ్రీమత్స్యవల్లభనారాయణస్వామి కలలో దర్శనమిచ్చి స్వామి రాకను తెలియజేశారు. తక్షణమే ఆ రాజావారు సేవకులతో కలసి మంగళవాయిద్యాలతో సముద్ర తీరానికి చేరుకున్నారు. పాలచెట్టు కాండమును మూల విరాట్గా తయారు చేయబడి ఓ పుణ్యస్త్రీ చేతులు మీదుగా పూజలు ప్రారంభమయినట్లు పురాణ కథనం. అప్పటి వరకు సంతానము లేని రాజావారికి



ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం కలిగినట్లు నేటికీ చెబుతారు. అప్పటి ప్రజలు తమ సంతానం మొదటి తలనీలాలు ఇచ్చటనే చెల్లించుట ఇప్పటికీ ఆనవాయితీగా ఉంది. క్రీ.శ. 1803లో నిర్మించిన ఈ దేవాలయం నేటికీ నిత్య ధూప నైవేద్యాలతో పూజలు అందుకుంటుంది. ఆలయ ప్రాంగణంలో గల గరుడ స్థంబానికి నూతన దంపతులు ఆలింగనం చేసుకుని ఉత్తమ సంతానం కావాలని ఇప్పటికీ కోరుకుంటూ ఉంటారు. దేవుని సన్నిధిలో గల తులసికోట వద్ద జీవితాంతం పెనవేసుకునే 'నేస్తరికం' కట్టుకోవడం విశేషం. ఈ ప్రాంత ప్రజల ఏ పుణ్యక్షేత్రాలు దర్శించిన చివరగా రట్టిలో గల శ్రీమత్స్య వల్లభనారాయణస్వామి దర్శనంతో సంపూర్ణ యాత్ర చేసినట్లు అవుతుందని ప్రగాఢ విశ్వాసం. స్వామికి ప్రీతి పాత్రమైన అమృతబాండము ముఖ్య ప్రసాదంగా ఇవ్వడం ఆనవాయితీ. డోలోత్సవాల్లో స్వామి ప్రత్యేక పూజలు, తిరువీధి మహోత్సవాలు, ప్రత్యేక సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కామదహనం(మఖా), డోలోత్సవం, తిరువీధి మహోత్సవాలు, పూర్ణమి సముద్రస్నానాలు, ప్రత్యేక కోలసేవ కార్యక్రమాలు జరుగుతాయని, డోలోత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.



## సోంపేటలో ట్రాఫిక్ ఆంక్షలు

**సోంపేట, మార్చి 6(వార్త):** సోంపేట పట్టణంలో ఎల్లమ్మ యాత్ర సందర్భంగా భారీ వాహనాలు, బస్సులు బారువ నుంచి సోంపేట వైపు, సోంపేట నుంచి బారువ వైపు రాకుండా సహకరించాలి. ఎల్లమ్మ యాత్ర సందర్భంగా ఉదయం 11 గంటల నుండి భారీ వాహనాలు కోర్లం నుంచి నేరుగా జాతీయ రహదారిపై సోంపేట వైపు వెళ్లాలి, తిరిగి సోంపేట నుంచి జాతీయ రహదారిపై కోర్లం వైపు వెళ్లాలి. ఎల్లమ్మ యాత్ర నేపథ్యంలో సోంపేట పట్టణంతో పాటుగా చుట్టుపక్క గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఎల్లమ్మను దర్శించేందుకు సోంపేట చేరుకుంటారు. రద్దీ నేపథ్యంలో ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి గాంధీ మండపం నుంచి ద్విచక్ర వాహనాలు తో పాటుగా ఏ ఒక్క వాహనాన్ని బారువ వైపు వెళ్లకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని జింకిభద్ర జంక్షన్ నుంచి సోంపేట వైపు ద్విచక్ర వాహనాలు సైతం రాకుండా ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరిగిందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించి సహకరించాలి.

## రోగులకు ఆధార్ తప్పనిసరి

**ఇచ్ఛాపురం, మార్చి 6(వార్త):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు రోగులకు ఆధార్ తప్పనిసరి అని స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవేందర్ రెడ్డి అన్నారు.హాస్పిటల్ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఇ హాస్పిటల్ గురించి వివరించారు. ఇకనుంచి ప్రతి ఒక్క పేషంటు తమ యొక్క ఆధార్ కార్డు తెచ్చి పేషంటు యొక్క కేస్ స్టడీ వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, దీనివల్ల పేషెంట్ తాలూకా ఆరోగ్య స్థితి ఏ హాస్పిటల్ నందు అయినా తెలుసుకోవచ్చని,తమ యొక్క సమస్యను సులభంగా గుర్తించవచ్చని మరియు చికిత్స సులభంగా పొందవచ్చని అన్నారు. సమావేశంలో డాక్టర్ అనూష, డాక్టర్ శిల్ప, డాక్టర్ బి గౌతమి, హెడ్ నర్సు, ఐ సి టి సి కౌన్సిలర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546